JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 306 25 గురువారం జూన్ 2026 ఎడిటర్ గుంటపల్లి స్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5

# ఎమ్మెల్యే గంగుల ఫైర్

జనసైన్యం సిటి

కరీంనగర్ జిల్లా కేంద్రంలో ప్రోటోకాల్ వివాదం చోటు చేసుకుంది. అధికారిక కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే అయిన తనకు సమాచారం ఇవ్వకపోవడం ఏంటంటూ అసహనం వ్యక్తం చేశారు. గంగుల కమలాకర్. నూతన కలెక్టరేట్ ఆవరణలో రూ. 2 కోట్లతో హెలిప్యాడ్, ఉత్తర ద్వారం, మెయిన్ రోడ్ తదితర పనులకు శ్రీకారం చుట్టారు. సుడా నిధులతో చేపట్టిన ఈ కార్యక్రమానికి ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ కొలగాని శ్రీనివాస్, కలెక్టర్ చిత్రా మిశ్రా, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రోటోకాల్ ప్రకారం అధికారులు నడుచుకోవడం లేదని, సమాచారం ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకూడదని గంగుల కమలాకర్ స్పష్టం చేశారు.ఆయన అసహనం వ్యక్తం చేసిన వీడియో వైరల్ అవుతోంది.



## మొహర్రం పండుగకు ఏర్పాట్లు చేయాలి

### అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



జనసైన్యం సిటి

మొహర్రం పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేందుకు అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మొహర్రం పండుగ ఏర్పాట్లు, నిర్వహణపై వివిధ శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మొహర్రం పర్వదిన ఏర్పాట్లు, నిర్వహణపై అధికారులు, ముస్లిం మత పెద్దలతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మొహర్రం సందర్బంగా ఊరేగింపు మార్గాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సౌకర్యం, ప్రత్యేక మరమ్మతులు, విద్యుత్ దీపాలు, నిరంతర విద్యుత్తు సరఫరా, వైద్య శిబిరాలు, అగ్నిమాపక భద్రత చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లను చేయాలని అన్నారు. మున్సిపల్, విద్యుత్, ఇతర సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పండుగకు పకడ్బందీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో మతపెద్దలు సూచించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఊరేగింపు కోసం ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసులకు సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డి సి పి వెంకటరమణ, ఆర్డీవోలు షర్మిల, జల కుమారి వివిధ శాఖల ఉన్నతాధికారులు, మొహరం పండుగ నిర్వహణ కమిటీ నాయకులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో లెడ్ పై అవగాహన సదస్సు

జనసైన్యం సిటి




విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణయాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా వారు ఆరోగ్యంగా ఉండాలని తద్వారా సంపూర్ణంగా లక్ష్యాలను చేరుకుంటారని పోతరాజు హరి ప్రసాద్, ఐఏఎస్ , అదనపు కలెక్టర్, కరీంనగర్, ఎన్.ప్రశాంత్ రెడ్డి, కరీంనగర్ జిల్లా విద్యాధికారి (ఎఫ్ఏసి)కరీంనగర్ తో కలిసి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ.టెక్నో పాఠశాలను లెడ్ పై నిర్వహించినటువంటి అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. లిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ శరీరంలో ముఖ్యంగా పిల్లలలో సీసం (లెడ్) పేరుకుపోవడాన్ని లీడ్ పైజనింగ్ అంటామని దీని వలన మెదడు, కాలేయం, మూత్రపిండాలు దెబ్బతింటాయని ఇది కలుషితమైన గాలి, పాత పాయింట్లు, నీరు మరియు ఆహారం ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుందని చెప్పారు . లీడ్ సెజనింగ్ ప్రపంచవ్యాప్తంగా పిల్లలను చాలా ఉంటుందని తెలుపుతూ దీనికి సంబంధించినటువంటి జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లతో సంప్రదింపుల తద్వారా సీసం యొక్క ప్రభావాన్ని తక్కువ చేయాలని వారు చెప్పారు. ఎందుకంటే సీసం ఒక విషం లాంటిదని మరియు మానవాళికి పెను ప్రభావాన్ని సృష్టిస్తుందని అభిప్రాయపడ్డారు . శరీరంలో అధికంగా ఉండడం వలన వివిధ అవయవాలు, వ్యవస్థలమాలు చూపిస్తుందని చెప్పారు. ప్రతి ఒక్కరు రక్తంలో అధిక పరిణామాలను తెలుసుకోవాలి అని సూచించారు. ప్రతి వ్యక్తికి ఐదు నాలుగు గ్రామ్స్ కంటే ఎక్కువగా సీసం ఉండకూడదని రక్త శాతం లో బలహీనత ఏర్పడుతుందని మరో చెప్పారు. నేటి ప్రపంచంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రణాళికను చేసుకొని అమలుపరచాలని వారు చెప్పారు. కార్యక్రమంలో పలువురు ప్రతినిధులు, ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు .



నోముల శ్రీజకు జన్మదిన శుభాకాంక్షలు



కుమార్ స్వప్న దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు



సాకేత్ కు జన్మదిన శుభాకాంక్షలు

# సైన్స్ వింగ్ కళాశాల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి




**జనసైన్యం సిటి**

భారత విద్యార్థి ఫెడరేషన్ (SFI) కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కరీంనగర్ పట్టణంలోని ప్రభుత్వ సైన్స్ వింగ్ జూనియర్ కళాశాలను నాయకులు సర్వే చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ... ఎంతోమంది మేధావులను అందించిన సైన్స్ వింగ్ కళాశాల, నేడు కనీస వసతులు లేక అల్లాడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలలో విద్యార్థులకు సరిపడా బెంచీలు, క్లాస్ రూములు, ల్యాబ్స్ లేని పరిస్థితి ఉందన్నారు. కళాశాలకు మొత్తం 26 తరగతి గదులు అవసరం ఉండగా, కేవలం 12 రూములతోనే నెట్టుకొస్తున్నారని విమర్శించారు. పక్కనే ఉన్న పాడుబడిన తరగతి గదుల్లో ఎలాంటి సదుపాయాలు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కరీంనగర్ నడిబొడ్డున ఉన్న సైన్స్ వింగ్ కళాశాల సమస్యలు అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎందుకు కనిపించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఏఈటీ (గాజు) సబ్జెక్టుకు కనీసం ఫ్యాకల్టీని కూడా రిక్రూట్ చేయలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. ఈ విద్యాసంవత్సరంలో నూతన సిలబస్ ప్రవేశపెట్టి, ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు ల్యాబ్స్ నిర్వహించాలని చెప్తున్నప్పటికీ... కళాశాలలో మాత్రం ఎలాంటి ల్యాబ్ పరికరాలు లేవని మండిపడ్డారు. కావున ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి ల్యాబ్ పరికరాలను సమకూర్చాలని, మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పి ఇప్పటికి కూడా విద్యార్థులను విద్యారంగ సమస్యలను పట్టించుకున్న దాఖలాలు రాష్ట్ర వ్యాప్తంగా లేవు రోజు రోజుకి విద్యార్థులకు సమస్యలు పుట్టగొడుగుల్లా పెరిగిపోతున్న గాని ఎందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చలనం లేదు అని అన్నారు. ప్రతి ఏటా విద్యారంగానికి కేటాయించే బడ్జెట్లో కోతలు వేస్తూ పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలో కనీసం మౌలిక వసతుల పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా కనిపిస్తుంది కావున తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వినయ్, గట్టు ఆకాష్ జిల్లా కమిటీ సభ్యులు సన్నీ, నరేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయకపోతే ప్రభుత్వం పైన యుద్ధమే

**జనసైన్యం సిటి**




భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ శాతవాహన యూనివర్సిటీ ముఖ్య నాయకుల సమావేశం ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ అధ్యక్షులు సాయి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్ మాట్లాడుతూ శాతవాహన యూనివర్సిటీలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేశారు, రెగ్యులర్ చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వం పైన యుద్దానికి సిద్ధమవుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. విశ్వవిద్యాలయం విజ్ఞానానికి పునాది అట్లాంటి విద్యా కేంద్రాలలో విద్యార్థులు అసౌకర్యంగా ఉండడం జరుగుతుందని వారికి సమస్యలతో స్వాగతం పలుకుతున్న పరిస్థిని నెలకొంది అని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విశ్వవిద్యాలయ పైన వివక్ష చూపిస్తుంది సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు గతంలో రెగ్యులర్ గా ఉండేవని వాటిని సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు గా మార్చి విద్యార్థులకు తీవ్ర అన్యాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం మిగిల్చింది అని వారు అన్నారు. ప్రభుత్వ యూనివర్సిటీలలో చదువుకునే విద్యార్థులు వారికి ఆసరాగా అండగా నిలవాల్సిన ప్రభుత్వాలు విద్యార్థులకు అదనపు భారాన్ని మోపడం చాలా బాధాకరమని దీని ద్వారా ఫీజులు కట్టలేని పరిస్థితిలో విద్యార్థులు ఉన్నారు. పేద మధ్య తరగతి విద్యార్థులకు సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు అధిక భారంగా ఉంది దీని ద్వారా విద్యార్థులు చదువులకు దూరం అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది అని వారు అవేదన వ్యక్తం చేశారు. తక్షణమే శాతవాహన యూనివర్సిటీలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేసే విధంగా యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ఉమేష్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ సమస్యను పరిష్కారం చేసే విధంగా కృషి చేయాలని కోరారు ఈ సమస్యను పట్టించుకోకుండా యధావిధిగా వదిలేస్తే ఖచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థులు బుద్ధి చెప్పే పరిస్థితి వస్తుందని వారు హెచ్చరించారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్స్ లను రెగ్యులర్ చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వం పైన విద్యార్థులు యుద్దానికి సిద్ధమవుతారని వారు అన్నారు..ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ శాతవాహన యూనివర్సిటీ కార్యదర్శి అనిల్ , ఉపాధ్యక్షులు నవీన్ ,ఓం ప్రకాష్, నాయకులు ప్రశాంత్,సూరజ్, తదితరులు పాల్గొన్నారు....

# కొండగట్టు అంజన్న నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.1 లక్ష విరాళం

కొడిమ్యాల జన సైన్యం న్యూస్.



జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి నిత్యాన్నదాన ట్రస్టుకు కూకట్‌పల్లి వాస్తవ్యులు, భక్తుడు శ్రీ రంగ ధ్రువన్ పొన్నాల రూ.1 లక్షల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈఓ) ఎస్. అంజనారెడ్డికి విరాళ చెక్కును అందించారు. స్వామివారి అపార కృపతో కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థిస్తూ, వేలాది మంది భక్తులకు నిత్యం అన్నప్రసాదం అందించే పవిత్ర నిత్యాన్నదాన కార్యక్రమానికి తన వంతు సహకారంగా ఈ విరాళాన్ని సమర్పించినట్లు రంగ ధ్రువన్ పొన్నాల తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి. ఎస్. అంజనారెడ్డి మాట్లాడుతూ, కొండగట్టు అంజన్న సన్నిధిలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన సేవకు భక్తులు అందిస్తున్న విరాళాలు ఎంతో ప్రోత్సాహకరమని అన్నారు. భక్తుల సహకారంతో ప్రతిరోజూ ఆలయానికి వచ్చే వేలాది మందికి అన్నప్రసాదం అందిస్తున్నామని పేర్కొన్నారు. దాతకు ఆలయ అధికారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి, స్వామివారి ప్రసాదం,ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ సునీల్, టెంపుల్ ఇన్స్పెక్టర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## 13 వ డివిజన్ మార్కండేయనగర్‌లో ఓపెన్ జిమ్ ప్రారంభం



**జనసైన్యం సిటి**

కరీంనగర్ నగర అభివృద్ధిలో భాగంగా నగరంలోని 13వ డివిజన్ మార్కండేయనగర్‌లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ సహకారంతో మలయప్ప ఫౌండేషన్ CSR నిధుల ద్వారా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్‌ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు మరియు యువతలో ఫిట్‌నెస్‌పై అవగాహన పెంపొందించేందుకు ఓపెన్ జిమ్‌లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. నగరంలోని ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 13వ డివిజన్ కార్పొరేటర్ తేళ్ల లక్ష్మి రమేష్ , మున్సిపల్ అధికారులు, నాయకులు, మహిళలు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. అనంతరం నగరంలోని 1వ డివిజన్ బృందావన్ కాలనీలో రూ. 29.70 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు మరియు డ్రైన్ నిర్మాణ పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగరంలోని ప్రతి డివిజన్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ కార్పొరేటర్ భారి అపర్ణ జితేందర్ , డీఈ వెంకటేశ్వర్లు , మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## 2 కోట్ల సుడా నిధులతో హెలిప్యాడ్, కలెక్టరేట్ ఉత్తరం మెయిన్ రోడ్డు, గార్డెన్ల నిర్మాణానికి శంకుస్థాపన



**జనసైన్యం సిటి**

కలెక్టరేట్ వెనుక గల పాత హెలిప్యాడ్ పార్క్ లో నూతనంగా హెలిప్యాడ్ నిర్మాణానికి మరియు నూతనంగా నిర్మించిన కలెక్టరేట్ కు ఉత్తరం వైపు సిసి రోడ్డు నిర్మాణానికి పార్కులకు సుడా నిధులు 2 కోట్లతో టెండర్లు పిలిచి ఈ రోజు శంకుస్థాపన చేయడం జరిగింది. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్,మేయర్ కొలగాని శ్రీనివాస్,కలెక్టర్ చిత్రా మిశ్రా, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్,అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



# నిర్జల ఏకాదశి ఉపవాసంతో మోక్ష ప్రాప్తి

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

(25 జూన్ 2026 "నిర్జల ఏకాదశి" పుణ్య గడియల సందర్భంగా)



2 4

నిర్జల ఏకాదశి తిథి జూన్ 25, 2026 గురువారం పుణ్య ఆధ్యాత్మిక గడియల్లో హిందూ మతస్థులు పరమ పవిత్రంగా జరుపుకుంటారు. ప్రతి ఏడాది వచ్చే 24 ఏకాదశి రోజుల్లో అత్యంత శక్తివంతమైనదిగ, సవాలుతో కూడినదిగా భావిస్తారు. నిర్జల ఏకాదశి రోజున ఉపవాసం పాటిస్తే అత్యంత ఫలవంతమైనదిగా, కష్టతరమైనదిగా చెబుతారు. 24 రోజుల్లో పాటిస్తే లభించే పుణ్యం ఒక్క నిర్జల ఏకాదశి రోజున పాటిస్తే కలుగుతుంది. నిర్జల ఏకాదశి రోజున నీరు, ఆహారం తీసుకోకుండా 24 గంటల పాటు ఉపవాసం చేస్తూ, ఆ వ్రతాన్ని సవాలుగా తీసుకొని పాటించాలి. విశ్వాసం, క్రమశిక్షణ, సరైన భక్తితో పాటిస్తే పాపాలు తొలగిపోతాయని నమ్ముతారు.

### భీమ (పాండవ) ఏకాదశి:

'నిర్' అనగా 'లేకుండా' అని, 'జలం' అనగా 'నీరు' అనే సంస్కృత పద అర్థం. నీరు వాడకుండా లేదా తీసుకోకుండా చేసే ఉపవాసాన్ని నిర్జల ఏకాదశి రోజున అత్యంత పరమ పవిత్ర భక్తి ప్రపత్తులతో పాటిస్తారు. ఆహార ప్రియుడైన భీముడు అన్ని ఏకాదశి ఉపవాసాలు పాటించాలనుకున్నప్పటికీ ఆకలి నియంత్రించుకోలేక పోతాడు. ఈ సమస్య పరిష్కారం కోసం వ్యాస మహర్షిని సంప్రదిస్తాడు. సంవత్సరంలో ఒక్క నిర్జల ఏకాదశి రోజున కఠినమైన నీరు, ఆహారం తీసుకోకుండా ఉపవాసం చేస్తే అన్ని ఏకాదశుల్లో ఉపవాసం చేసిన ఫలితం లభిస్తుందని సలహా ఇస్తాడు. భీముడు నిర్జల ఏకాదశి రోజున ఉపవాసం పాటించి ఏకాదశుల పుణ్యాన్ని పొందుతాడని శాస్త్రం వివరిస్తున్నది. నిర్జల ఏకాదశి రోజున బట్టలు, ఆహార ధాన్యాలు, గొడుగులు, చేతి ఫ్యాన్లు, నీటి కుండలు, బంగారం లాంటివని కూడా దానం చేయాలని సూచించబడింది.

నిర్జల ఏకాదశి ఉపవాసాన్ని భక్తితో పాటించిన భక్తుల పాపాల విముక్తి, పుణ్య నదుల్లో స్నానం చేసినంత పుణ్యం, జనన మరణ చక్రాల నుంచి విముక్తి (మోక్షం), దీర్ఘాయువు, వంశ రక్షణ, గృహ ఆనందం, కుటుంబ శ్రేయస్సు, విష్ణువు ఆశీర్వాద రక్షణ కలుగుతాయని నమ్మకం. నిర్జల ఏకాదశిని భీమ ఏకాదశి లేదా పాండవుల ఏకాదశి అని కూడా పిలుస్తారు.


## ఉప్పల్ బాగయాత్ లో జులై 2 న భూ పోరాటాన్ని విజయవంతం చేద్దాం.

**జనసైన్యం సిటి**



జులై రెండున తెలంగాణ రక్షణ సేన ఆద్వర్యంలో చేపట్టిన భూ పోరాటం పోస్టర్ ఈరోజు జిల్లా కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుల జీఏజ రాష్ట్ర చైర్మన్ బోగే పద్మతో కలిసి ఆవిష్కరణ చేసి విలేకరుల సమావేశంలో ఇరువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1969 నుండి ఇప్పటివరకు రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన తెలంగాణ ఉద్యమంలో ఎంతోమంది తెలంగాణ ఉద్యమకారులు రాష్ట్ర సాధనలో పాల్గొని అనేకమంది కేసులపాలై లాఠి దెబ్బలు తిని సర్వం కోల్పోయి ఆఖరికి ఎంతోమంది ఉద్యమకారులు తమ జీవితాలనే కోల్పోయి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం రాష్ట్ర సాధన తర్వాత ఉద్యమ నాయకుడే ఈ రాష్ట్రాన్ని పాలించినప్పటికి ఉద్యమకారులకు అమరవీరుల కుటుంబాలు జైలు పాలై కేసుల ఎదుర్కొని తెలంగాణ రాష్ట్రంలో ఏదన్న ఒక గుర్తింపుకానీ ఉద్యమకారులకు సంక్షేమ కార్యక్రమాలు జరుగుతాయని తెలంగాణ ఉద్యమకారులు ఎదురుచూసిన గత ప్రభుత్వం పది సంవత్సరాలు పరిపాలించిన ఎక్కడ కూడా ఉద్యమకారుల ఊసు లేకుండా పరిపాలన చేసిన పరిస్థితిని మనం చూసినం పైగా తెలంగాణ ఉద్యమకారులను అడుగడుగున అవమాన పరుస్తూ చేసినటువంటి పరిస్థితి బీఆర్ఎస్ పాలనలో మనం చూసినాము. తెలంగాణ ఉద్యమ కారులందరూ ఈ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోను చూసి ఉద్యమ కారుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తానని ఉద్యమకారులకు పింఛన్ ఇస్తానని తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన వాళ్లకు 250 గజాల చొప్పున ఇంటి స్థలం ఇస్తా అని చెప్పి నమ్మబలికితే తెలంగాణ ఉద్యమకారులు అందర్నీ నమ్మించితే ఈ కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఉద్యమకారులు మద్దతు ఇవ్వడంతో అధికారంలోకి రావడం జరిగింది. అధికారంలోకి వచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ ఈ ఈ రెండున్నర సంవత్సరాలలో ఎక్కడ కూడా తెలంగాణ ఉద్యమకారుల పక్షాన వారు ఇచ్చిన హామీ మేరకు పని చేస్తున్నట్టు లేదు. ఈ విషయాన్ని గ్రహించిన శ్రీమతి కల్వకుంట్ల కవితమ్మ గారు జాగృతి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల పక్షాన ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం మొదలుపెట్టింది ఉద్యమకారులతో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించడం ఉద్యమకారులను చైతన్యం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇస్తానని చెప్పిన హామీలు నెరవేర్చాలని ఈ ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచింది కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం లో జాలే గుట్ట దగ్గర తెలంగాణ ఉద్యమకారుల కోసం భూ పోరాటానికి పూనుకొని ఒక నూతన పోరాటాన్ని శ్రీమతి కల్వకుంట్ల కవితమ్మ మొదలుపెట్టిందని అప్పుడు ఈ ప్రభుత్వంలో కొద్దిగా చలనం వచ్చింది ఏదో చేస్తున్నట్టు చేస్తే అందరం కూడా నిజంగా ప్రభుత్వం మేల్కొందని భావించడం కానీ మళ్లీ దాంట్లో కేకే కమిటీ పేరుతో ఒక కాలయాపన చేసే కార్యక్రమాన్ని ముందు పెట్టుకుంది ఆ కమిటీతో తెలంగాణ ఉద్యమకారులకు ఏమీ బురగదు ఏ న్యాయం జరగదు అనేది చాలా స్పష్టమైపోయింది తర్వాత మరి తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసినటువంటి ఉద్యమకారులకు భూమి దక్కాలంటే మళ్ళీ కవితమ్మ భూ పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది హైదరాబాదులోని ఉప్పల్ తెలంగాణలో ఉన్నటువంటి యావన్మంది తెలంగాణ ఉద్యమకారుల సమీకరించి అన్ని జిల్లాల నుండి ఉద్యమకారులను హైదరాబాదు పిలిపించి మరియు ఉప్పల్ బాగాయతులో ఉన్నటువంటి ప్రభుత్వ స్థలాలను ఉద్యమకారులు సొంతం చేసుకునేటువంటి కార్యక్రమం మన తెలంగాణ రక్షణకు తెలంగాణ ఉద్యమకారులు ఉద్యమ జేఏసీలు ఉద్యమ సంఘాలన్నీ కూడా ఇలా మద్దతు పలుకుతున్నాయి అందుకే జులై రెండున తెలంగాణలో కనీవినీ ఎరగని రీతిలో ఒక మహా భూ పోరాటానికి కవితమ్మ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమకారులు సిద్ధం అవుతున్నారని కరీంనగర్ జిల్లాలో ఉన్న తెలంగాణ ఉద్యమకారులు, ఉద్యమ సంఘాల ప్రతినిధులు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున అ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఈ ప్రభుత్వానికి ఉద్యమకారుల సత్త చూపాలని రెండు వందల యాభై గజాల చొప్పున భూమిని సొంతం చేసుకునే కార్యక్రమానికి కవితమ్మ పూనుకుంది మన అందరు కూడా పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాల్సిందిగా కరీంనగర్ జిల్లాలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్నటువంటి తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా ఉద్యమంలో పనిచేసినటువంటి ఉద్యమకారుల అందరిని పేరుపేరునా ఉప్పల్ బాగయాత్ చేరుకోవల్సిందిగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు అంకం శివరాణి, బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల సురేష్, జంగ అపర్ణ, గర్షకుర్తి విద్యాసాగర్, రంగరవేణి లక్ష్మణ్ తెలంగాణ ఉద్యమకారుల జీఏజ నాయకులు పోతు కనుకయ్య, బుస్స రవీందర్, అనంతగిరి సంపత్, అవుదుర్తి కళవతి, బోగే రాజేశ్వరి, దేవ అనసుర్య, చామణపల్లి చంద్రశేఖర్, నాగవేళ్ళి నిర్మల తదితరులు పాల్గొన్నారు..

## అన్నవరం కు నలిమెల బుచ్చమ్మ -రామచంద్రం స్మారక పురస్కారం




**జనసైన్యం సిటి**

ప్రముఖ కవి అన్నవరం దేవేందర్ కు నలిమెల బుచ్చమ్మ -రామచంద్రం స్మారక పురస్కార ప్రదాన సభ ఈనెల 28 ఆదివారం ఉదయం 10 గంటలకు కరీంనగర్ ఫిలిం భవన్ లో ఉంటుందని సాహితీ సోపతి ప్రతినిధి సివి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. బహుభాషా వేత్త , కేంద్ర సాహిత్య అకాడమీ అనువాద పురస్కార గ్రహీత డాక్టర్ నలిమెల భాస్కర్ కీర్తిశేషులైన తన తల్లిదండ్రులు నలిమెల బుచ్చమ్మ -రామచంద్రంల పేర సామాజిక సాహిత్య రంగాల్లో విశేష కృషి చేసిన వారిని ఎంపిక చేసి ప్రతి ఏటా 15 వేల రూపాయల పురస్కారాన్ని అందచేస్తానని ప్రకటించారు. తొలిసారిగా దానిని కరీంనగర్ కు చెందిన కవి రచయిత అన్నవరం దేవేందర్ ను గుర్తించి ఎంపిక చేసి గౌరవిస్తున్నారు .అలాగే డాక్టర్ నలిమెల భాస్కర్ 1985 లో పూర్తిచేసిన ఎంఫిల్ గ్రంథం ‘ తెలుగులో సామెతలు- ద్రావిడ భాషల్లో తులనాత్మక పరిశీలన, 1990 లో పూర్తిచేసిన పిహెడీ గ్రంథం ‘ తెలుగు మలయాళ సామెతలు కుటుంబ జీవన చిత్రణ’ రెండు పుస్తకాలను ఇట్టి సమావేశమునకు ముఖ్యఅతిథిగా హాజరవుతున్న తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వైస్ ఛాన్స్ లర్, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత ఆచార్య ఎన్ గోపి ఆవిష్కరిస్తారని సివి కుమార్ తెలిపారు. ఈ సమావేశం కు ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు కవి రచయిత నగునూరి శేఖర్ అధ్యక్షత వహిస్తారని, విశిష్ట అతిథిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ ఆచార్య ఎన్ రఘు హాజరవుతున్నారని తెలిపారు. ఆత్మీయ అతిథులుగా బీసీ రచయితల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు, కవి కథా రచయిత గాజోజు నాగభూషణం, కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్ కళాశాల తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ కవి రచయిత బూర్ల వెంకటేశ్వర్లు హాజరై ప్రసంగిస్తారని కుమార్ తెలిపారు. ఇట్టి సాహిత్య సమావేశమునకు కవులు రచయితలు పరిశోధకులు ఉపాధ్యాయులు హాజరుకావాలని సివి.కుమార్ ఆ ప్రకటనలో కోరారు.

# బధిర-అంధుల మార్గదర్శి హెలెన్ కెల్లర్ !

(25 జూన్ - 01 జులై వరకు “చెవిటి-అంధుల అవగాహన వారోత్సవాలు” సందర్భంగా)

**డాక్టర్ : మధుసూదన్ రెడ్డి బుర్ర**



కొందరు అభాగ్యులు వినికిడి సమస్యలతో పాటు దృష్టి దోషాలను కూడా కలిగి ఉంటారు. ఇలాంటి చెవిటి-అంధుల పట్ల పౌర సమాజం సానుకూలంగా స్పందించాలనే అవగాహన కల్పించడానికి ప్రతి ఏట 25 జూన్ నుంచి 01 జూలై వరకు “చెవిటి-అంధుల అవగాహన వారం (డెఫ్-బ్లైండ్ అవేర్‌నెస్ వీక్)” నిర్వహించుట ఆనవాయితీగా మారింది. ప్రపంచవ్యాప్తంగా 15 మిలియన్లకు పైగా బధిర-అంధులు ఉన్నట్లు అంచనా. ప్రఖ్యాత చెవిటి - అంధురాలు హెలెన్ కెల్లర్ జన్మదినం 27 జూన్ కూడా ఈ వారోత్సవాల్లో రావడం ప్రత్యేకం సందర్భంగా తీసుకోవాలి. చెవిటి-అంధులను అక్కున చేర్చుకోవడం, వారి హక్కుల హననాన్ని వ్యతిరేకించడం, ఆ వర్గాలకు అన్ని అవకాశాలు కల్పించడం, కెల్లర్ రచనలను చదవడం, హెలెన్ జీవితం నుంచి ప్రేరణ పొందడం లాంటివి నిత్యం జరగాలి. చెవిటి-అంధుల అవగాహన వారోత్సవాలు-2026 ఇతివృత్తంగా “ స్పర్శతో అనుసంధానం : అవాంతరాలను విచ్ఛిన్నం చేయడం, వార్డులను నిర్మించడం” అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతోంది.

**బహుముఖ ప్రజ్ఞాశాలి చెవిటి-అంధురాలు హెలెన్ కెల్లర్:**

బధిర-అంధులకు ప్రేరణగా నిలుస్తున్న హెలెన్ కెల్లర్ ఒక చురుకైన, ఆకర్షణీయమైన వక్త, ప్రఖ్యాత రచయిత, అంగవైకల్య వర్గాల పక్షపాతి, వారి అభ్యున్నతికి జీవితాన్ని అర్పించిన త్యాగశీలి. అత్యంత ప్రభావం కలిగించే ఉపన్యాసాలు, ప్రేరణ నింపే రచనలు, అంగవైకల్యం కలిగిన వర్గాల పక్షాన నిలవడం లాంటి పలు సద్గుణాలు కలిగిన హెలెన్ కెల్లర్ 27 జూన్ 1880న అమెరికాకు చెందిన అలబామాలో జన్మించారు. తన 19వ నెలలోనే వినికిడితో పాటు కంటి చూపును కోల్పోయిన చిన్నారి కెల్లర్ నిరుత్సాహపడకుండా తన జీవిత పోరాటాన్ని కొనసాగించింది. తన గురువు అన్నే సుల్లివన్ సహాయంతో చదువులతో పాటు ఆత్మ-ఆవిష్కరణను కొనసాగించింది. విద్యను కొనసాగిస్తూ బి. ఏ ఆర్ట్స్ డిగ్రీ పొందిన తొలి బధిర-అంధురాలిగా రికార్డు నెలకొల్పింది. పలు ప్రేరణాత్మక పుస్తకాలు రచించిన హెలెన్ కెల్లర్ తన ఆత్మకథను “ది స్టోరీ ఆఫ్ మై లైఫ్” అనే పేరుతో రాయడం, అది బహుళ ప్రచారం పొందడం జరిగింది. చెవిటి-అంధులాలైనప్పటికీ కెల్లర్ దాదాపు 35 దేశాలు తిరిగి తన ప్రసంగాలను కొనసాగించడం, వికలాంగులకు దారి దీపంగా నిలవడం జరిగింది. చేతి వేళ్ల సైగల భాష, పెదవుల కదలికల చేతులతో స్పృశిస్తూ అర్థం చేసుకోవడం, ఫింగర్-స్పెల్లింగ్ బ్రెయిలీ లిపి లోతులు నేర్చుకోని తన సత్తా చాటుతూ పలు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు, గౌరవాలు పొందారు. దివ్యాంగుల సంక్షేమానికిభారీగా నిధులను సేకరించింది. 30 జూన్ 1925న అంతర్జాతీయ లయన్స్ సంస్థలో పాల్గొని మాట్లాడుతూ అంధుల జీవితాల్లో వెలుగులు నింపాలని, “అంధత్వ నివారణ భటులు (నైట్స్ ఆఫ్ బ్లైండ్)”గా నిలవాలని కోరారు. కెల్లర్ పుట్టిన రోజు 27 జూన్‌న “హెలెన్ కెల్లర్ డే”గా పాటించడం జరుగుతున్నది. తన గురువు సుల్లివెన్ చనిపోవడంతో ఒంటరితనాన్ని గడిపి హెలెన్ కెల్లర్ 01 జూన్ 1968న తుదిశ్వాస విడిచింది.

చెవిటి-అంధుల అవగాహన వారంలో భాగంగా పౌర సమాజం తమ సమయాన్ని కేటాయిస్తూ, సంపదను వెచ్చిస్తూ, మేధను ఉపయోగిస్తూ వికలాంగుల చీకటి జీవితాల్లో వెలుగులు నింపే చర్యలకు పూనుకోవాలి. ఈ వారోత్సవాల్లో పలు వికలాంగుల విజయ గాథలు వినిపించడం, అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం, ప్రచార మాధ్యమాల్లో ప్రచారం నిర్వహించడం, మూఢ విశ్వాసాలను మట్టు పెట్టడం, అందరినీ కలుపుకొని అభివృద్ధి బాటన నడవడం లాంటివి ఏర్పాటు చేయాలి. చెవిటి వారిని, అంధులను అక్కున చేర్చుకోవడం మరువరాదు. సూర్యున్ని చూసే వారికి తన నీడ కనిపించదని నమ్మిన కెల్లర్ జీవితం ప్రేరణాత్మకం, అనుసరణీయం, అభినందనీయం.




# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త






బ్యాడ్మింటన్ .
టేబుల్ టెన్నిస్ .చెస్
.క్యారం బోర్డు రంగంలో
ఆసక్తిగలవారికి గంటకు
300 రూపాయల చొప్పున
కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్
టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు
ఇవ్వబడును. ముందస్తు బుకింగ్
చేసుకున్న వారికి ఇవ్వబడును
బుకింగ్ చేసుకోవాల్సిన
ఫోన్ నెంబర్
9246966660

## ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి
రాత్రి 10 గంటల వరకు






మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

**ఆట వేళలు**

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం

# డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు ఉద్యమిద్దాం



నేదునూరి కనకయ్య

డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం ప్రపంచానికి సామాజిక సమస్యగా పరిణమించింది. దేశ అభివృద్ధిలో చోదక శక్తిగా నిలిచిన యువత డ్రగ్స్ ఆల్కహాల్ మాదక ద్రవ్యాల మత్తులో చిక్కుకొని తమ శక్తి సామర్థ్యాలు నిర్వీర్యం చేసుకుంటున్నారు. డ్రగ్స్ మాదక ద్రవ్యాల దుర్వినియోగం యువత వినాశన కరంగ మారింది ఆశలు ఆకాంక్షలు కన్న కలలు విచ్చిన్నమై కుటుంబాలలో ఆనందకరమైన జీవితానికి అవరోధం కావడం శోచనీయం.

చరిత్రఐ'రా'స జూన్26 న ప్రపంచ డ్రగ్స్ మాదక ద్రవ్యాల నిరోధక దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా జరుపాలని 1987 నుండి ప్రపంచ వ్యాప్తంగా డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం అరికట్టేందుకు సభ్య దేశాల ప్రభుత్వాలకు హెచ్చరికలు జారీచేస్తూ మాదక ద్రవ్యాల మహమ్మారికి వ్యతిరేకంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తుంది. . డ్రగ్స్ మత్తు పదార్థాలు మాదక ద్రవ్యాల వినియోగం రావాణా వల్ల ఏర్పడే దుష్ఫలితాల పట్ల ప్రజలకు పౌరసమాజానికి అవగాహన చైతన్యం కలిగించడం ముఖ్య ఉద్దేశం పత్రికల్లో మీడియాలో డ్రగ్స్. మాదక ద్రవ్యాల వినియోగం వార్తలు సమాజాన్ని కలవర పెడుతున్నాయి.

## డ్రగ్స్ మాఫియా రాజ్యమేలుతుంది

ప్రపంచ వ్యాప్తంగా డ్రగ్స్ మాఫియా రాజ్యమేలుతుంది. చిన్న పట్టణాల నుంచి మెట్రోపాలిటన్ నగరాలకు డ్రగ్స్ వ్యాపారం మూడు పువ్వులు అరవై కాయలుగా కొనసాగుతుంది స్కూల్ కాలేజీ యూనివర్సిటీలు డ్రగ్స్.విక్రయ కేంద్రాలుగా విలసిల్లుతున్నాయి. డ్రగ్స్ మాదక ద్రవ్యాల వ్యాపారం మాఫియా యువతను నిర్వీర్యం చేస్తూ లక్షల కోట్ల చీకటి వ్యాపారం చేస్తున్నాయి. యువత మత్తు కు ఆకర్షితులై మత్తు నుండి బయట పడలేక తమ జీవితాలను బలిచేసుకుంటున్నారు. కొంత మంది ఆత్మహత్యలకు పాల్పదుతున్నరు. పెరిగిన డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం ప్రపంచవ్యాప్తంగా దాదాపు 269 మిలియన్ల మంది మాదక ద్రవ్యాలకు బానిస అయ్యారని నివేదికలు వెల్లడించాయి. వీరే కాకుండా ఎప్పుడైన ఒకసారి వినియోగించేవారు 5.5% మంది ఉన్నారు. దేశంలో మద్యం వినియోగించే వారు16 కోట్ల మంది గంజాయి 3.1 కోట్లు హీరోయిన్ 2.8 కోట్లు కోకైన్ ఇతర మత్తుపదార్తాలు 1.18 కోట్ల మంది వాడుతున్నారని నివేదికలు వెల్లడిస్తున్నాయి. డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం ప్రపంచ వ్యాప్తంగా 2004లో 21 శాతం వాడుతుంటే నేడు 29.5% పెరిగిందని యు'ఎన్'ఓ'డి'సి విడుదల చేసిన నివేదిక తెలిపింది .ఈ నివేదిక ప్రకారం మాదక ద్రవ్యాల వినియోగం వల్ల ప్రపంచ వ్యాప్తంగా అర మిలియను మంది 2019లో మరణిస్తే ఇండియాలో జరిగిన ఆత్మహత్యల్లో ఎక్కువ శాతం ఈ కోవకు చెందినవేనని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రమాదకరమైన మాదకద్రవ్యాలు ఉపయోగించే వారు 0.71 శాతం ఉంటే ప్రపంచ సగటు కంటే ఎక్కువగా మన దేశంలో 2.65% ఈ ప్రమాదకరమైన డ్రగ్స్ వాడుతున్నారని నివేదిక పేర్కొంది 1985లో నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకో ట్రాఫిక్ సబ్ స్టాన్సెస్ చట్టం ప్రకారం మాదద్రవ్యాలు కలిగి ఉండటం సరఫరా ఉత్పత్తి చట్టరీత్యా నేరం అయినప్పటికీ ఈరోజు మనదేశంలో విచ్చల విడిగా డ్రగ్స్ దొరుకుతూనే ఉన్నాయి. వాడకం పెరుగుతుంది ఇంతటి ప్రమాదకరమైన సమస్య రోజురోజు కు తీవ్రమవుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయి. దీని కోసం తక్షణ పరిష్కారం కోసం ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలి.

## నిరంతర అప్రమత్తత

డ్రగ్స్ మాదక ద్రవ్యాల దుర్వినియోగం డ్రగ్స్ అక్రమ రవాణా కు వ్యతిరేకంగా జరిగే కార్యక్రమాలు ఒక రోజు కాకుండా నిరంతరం జరగాలి. వీటివల్ల కలిగే ప్రమాదాల గురించి అవగాహన కల్పించాలి. ఈ సమస్య పరిష్కరించడానికి సమర్థవంతమైన పాలన చట్టబద్ధమైన విధానాలను రూపొందించాలి. ప్రభుత్వాలు స్థానిక సంస్థలు మహిళా సంఘాలు పౌర సమాజం స్వచ్ఛంధ సంస్థలు మాదక ద్రవ్యాలకు సంబంధించిన చట్టాలు కార్యక్రమాలు పట్ల ప్రజలకు అవగాహన కలిగించాలి .డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగ వ్యతిరేక సమాచారాన్ని పంచుకోవాలి మాదకద్రవ్యాలు సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి ప్రభుత్వాలు రాజ్యాంగ వ్యవస్థలు ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు విద్యావేత్తలు సమిష్టిగా కృషి చేయాలి. ఒక్కరోజు మాత్రమే దీని గురించి ఆలోచించి మర్చిపోకూడదు. అక్రమ రవాణా ఎదుర్కోవడానికి అంతర్జాతీయంగా దేశాల మధ్యన సహకారం అవసరం. వ్యక్తులు కుటుంబాలు సమాజాలపై మాదకద్రవ్యాల దుర్వినియోగం గురించి అవగాహన చైతన్యం కలిగించాలి .నివారణ చికిత్స పునరావా స కార్యక్రమాలను ప్రోత్సహించాలి . మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరిగే కార్యక్రమాల్లో ప్రజలందరూ సంపూర్ణ భాగస్వాములై డ్రగ్స్ రహిత సమాజం యొక్క ప్రాముఖ్యతను ప్రచారం చేయాలి . వర్క్ షాపలు సదస్సులు చర్చలు ఏర్పాటు చేయాలి. మత్తు పదార్థాలు కు వ్యతిరేకంగా ప్రచారం చేసే వ్యక్తులను సంస్థలను




అవార్డులుఇచ్చి ప్రోత్సహించాలి. పాఠశాలలు కళాశాలలో డ్రగ్స్ ప్రభావాలు గురించి సదస్సులు నిర్వహించాలి. నైతిక విద్యను పాఠ్యాంశంలో ప్రవేశపెట్టి డ్రగ్స్ రహిత ఆరోగ్యకరమైన జీవనశైలి పెంపొందించే విద్య బోధన పాఠ్య ప్రణాళికలు అమలు చేయాలి.

## కాశ్మీర్ మాదక ద్రవ్యాల ప్రభావం

కాశ్మీర్ ప్రాంతములో డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగానికి యువత బానిసలుగా మారిపోతున్నారు. జమ్ము కాశ్మీర్లో దాదాపు 10 లక్షల జనాభా వుంటే 8 శాతం ప్రజలు గంజాయి ఓపియాయిడ్లు వంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడ్డారు ఈ సమాచారాన్ని కేంద్ర మంత్రి పార్లమెంట్లో వెల్లడించారు. రేహబి లేషన్ కొరకు వచ్చే రోగుల సంఖ్య ఓ 10 ఏళ్లకు ముందు రోజుకు 10బి 12 డ్రగ్స్ అడ్డిక్షన్ కేసులు వచ్చేవి ఇప్పుడు 150బి 200 కేసులు వస్తున్నాయి ఇది ఆందోళన కలిగించే విషయం అని సైక్రటిస్ట్ డాక్టర్ ప్రొఫెసర్ యాసిర్ రాథార్ ప్రకటించారు. దేశంలో చాలా చోట్ల డ్రగ్స్ మాదక ద్రవ్యాల వ్యసారం విస్తిరించి వుంది.

## ఐ 'రా'స నివేదిక డ్రగ్స్ అంచనా

ఐక్య రాజ్య సమితి నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 157 దేశాల్లో గంజాయి సాగు అవుతుంది. దేశంలో అనేక రాష్ట్రాలలో ఈ సమస్య తీవ్రంగా వుంది ఈశాన్య రాష్ట్రాలు అంతర్జాతీయ పోర్టులు ప్రైవేట్ పోర్టులు ద్వారా ఎక్కవ సప్లయ్ అవుతుంది కృష్ణా పట్నం పోర్టు శంషాబాద్ ఎయిర్ పోర్టులో డ్రగ్స్ మాదక ద్రవ్యాలు పట్టుబడుతున్నాయి. అభివృద్ధి చెందుతున్న పేద దేశాలలో ఈ వ్యాపారం ఎక్కువగా జరుగుతుంది. ప్రపంచీకరణ కార్పొరేటీకరణ ప్రభావం వల్ల డాగ్స్ వ్యాపారం విస్తరిస్తుంది. 20 30 నాటికి మాదకద్రవ్యాల వ్యాపారం 11% పెరిగిపోతుందని ఐ'రా'స నివేదిక పేర్కొంది. ఆకలి 'దారిద్రం 'పేదరికం నిరుద్యోగం' వైద్యం అందకపోవడం లాంటి అనేక సమస్యలతో సతమవుతున్న ప్రజలను కార్పొరేట్ సంస్థలు మాదకద్రవ్యాల వ్యాపారంతో దేశాన్ని దోచుకోవడంతో పాటు యువతను నిర్వీర్యం చేస్తున్నారు. మత్తుకు బానిస లైన యువత డాగ్స్ ను పొందడం కోసం అనేక ఘాతకాలకు పాల్పడిన సంఘటనలు ఉన్నాయి. యువత హింసకు దోపిడీకి పాలుపడుతున్నారు. హింస పెరిగిపోతుంది. కార్పోరేట్ సంస్థల ప్రభుత్వాలు అండగా నిలవడం కరోన మహమ్మారి ప్రపంచాన్ని వనణికించిన సమయంలోను కార్పొరేట్ల దందాను ప్రభుత్వాలు అరికట్టలేకపోయాయి. ఉచిత వాక్సిన్ అందించి ప్రపంచాన్ని కాపాడుకోవాల్సిన ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ప్రవర్తించి కాసులు దండుకునేందుకు దారులు వేసింది.

## యువత శక్తి నిర్వీర్యం

డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం యువతను శారీరకంగా మానసికంగా కుంగ తీస్తుంది.తీవ్రమైన భావోద్వేగాలకు గురిచేస్తుంది. యువ శక్తే దేశ శక్తి అంటున్న ప్రభుత్వాలు యువ శక్తి సామర్థ్యాలను నిర్వీర్యం చేసే బలహీన పరిచే మత్తు పదార్థాల మాదక ద్రవ్యాల వైపు పయనిస్తున్న యువతను కట్టడి చేయలేక పోవడం పాలకుల నిలక్ష్యానికి ప్రతీక డ్రగ్స్ వినియోగం వల్ల దేశాభి వృదికి వెన్నెముకగా వుండ వలసిన యువత నిర్విర్యంఅవుతుంది. డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే భౌతిక మానసిక సామాజిక ఆర్థిక నష్టాల గురించి ప్రజల్లో అవగాహన కలిగించాలి.

నషా ముక్త్ భారత్ అభియాన్ పథకం ద్వారా272 జిల్లాలో 13000 మంది వలంటర్లను పెట్టి డ్రగ్స్ అరికట్టాలన్న కార్యాచరణ అమలుకు నోచుకోలేదు.

డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడానికి యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వం పబ్బులు ' క్లబ్బులు సినీ పరిశ్రమలో పాటశాల కళాశాల స్థాయిలో డ్రగ్స్ వ్యతిరేక ప్రచారాన్ని విస్తృత స్థాయిలో నిర్వహించాలి.

డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం అక్రమ రవాణా కేసులను విచారించడానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి దోషులకు కటిన శిక్షలు అమలు చెయ్యాలి.

ఐటి పరిశ్రమలో డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం వ్యాపారాన్ని అరికట్టాలి.

డ్రగ్స్ అడిక్ట్ గా మారిన యువతకు సమగ్ర వైద్య ఆరోగ్య పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలి.కౌన్సెలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యల మీద అవగాహన కలిగించాలి.

మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడటానికి విధ్య నివారణ చికిత్స చట్టాల అమలుతో కూడిన ఏకీకృత విధానం అమలు చెయ్యాలి.

మాదక ద్రవ్యాల దుర్వినియోగం సమాజం ఉమ్మడి సమస్య డ్రగ్స్ రహిత సమాజ స్థాపన ప్రతి పౌరుని సామాజిక బాధ్యత.

భవిష్యత్తు తరాలకు డ్రగ్స్ మాదక ద్రవ్యాల బారిన పడకుండా సమగ్ర మాదక ద్రవ్యాల వ్యతిరేఖ వ్యూహాన్ని ప్రభుత్వాలు అనుసరించాలి.

ప్రతి పౌరుడు ఆరోగ్యకరమైన సురక్షితమైన ప్రపంచం వైపుకు ప్రోత్సహించిన నాడే డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం రవాణా వ్యతిరేక దినానికి సార్థకత. డ్రగ్స్ మాదక ద్రవ్యాల మహమ్మారి నుండి యువతను రక్షించే చర్యలు ప్రభుత్వం చేపట్టాలి

యువతే దేశ భవిత డ్రగ్స్ రహిత సమాజ స్థాపన కోసం దీక్ష బూనాలి.

అందరికీ ఆరోగ్యం లక్ష్య సాధనకు సమగ్ర వైద్య ఆరోగ్య సంరక్షణ సంగ్ర వ్యాహాలను రూపొందించి డ్రగ్స్ రహిత సమాజ స్థాపన కోసం ప్రభుత్వాలు సమాజం ఉద్యమించాలి.

# విశ్వ విజేత



రోడ్డు
పక్కన సాగు భూమికి..
రహదారి పక్కన ఇంటికి...
ధరలు ఆకాశాన్ని అంటుకుంటాయి
మనిషి రోడ్డున పడితే మాత్రం..
విలువ పాతాళానికి పడిపోయినట్లే !
పిల్లాడిని భుజాన ఎత్తుకొని..
పెంచితే నడవడం నేర్చుకోలేడు
బిడ్డ చేయి పట్టుకొని నడిపితే..
పరుగెత్తడం ఏమిటో తెలుసుకోలేరు
బిడ్డను సదా నీడలా గమనిస్తూ..
స్వతంత్రంగా ఎగరమని వదిలేస్తే ..
విశ్వ విజేతగా తిరిగి వస్తాడు !
చేసిన కర్మ ఎన్నడూ రుణపడదు
మనం ఏం చేస్తే అదే తిరిగి వస్తుంది
ప్రేమ, మోసం, బాధలు ఏవైనా..
కాలక్రమంలో మనకు అవే చేరతాయి
సత్కర్మలు చేస్తే అవే తిరిగి వస్తాయి
మంచిని చేస్తే ఆలస్యంగా అయినా..
మంచే మనల్ని తప్పక ఆహ్వానిస్తుంది !
జారి పడితే చేసిన తప్పు తెలుస్తుంది
అతి ఆవేశంతో అనర్థం జరుగుతుంది
లోకానికి జంకితే ముందడుగు పడదు
అందర్నీ నమ్మితే మోసపోవడం ఖాయం
కొందరినైనా నమ్మకపోతే జీవించలేం
ఆత్మవిశ్వాసం సన్నగిల్లితే వైఫల్య ఫలం
ఈర్ష్య అసూయలే చెదలై పట్టి పీడిస్తాయి !

మధుపాళీ

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



**జనసైన్యం సిటి**

మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చైల్డ్ హెల్ప్ లైన్-1098 విభాగం, నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలలో భాగంగా బుధవారం సుభాష్‌నగర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్-1098 జిల్లా కోఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్ పాల్గొని విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్యంపై వాటి ప్రభావం, కుటుంబం మరియు సమాజంపై ఏర్పడే ప్రతికూల పరిణామాల గురించి వివరించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. అలాగే ఎలాంటి ఆపదలో ఉన్న పిల్లలైనా చైల్డ్ హెల్ప్ లైన్-1098 సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, చైల్డ్ హెల్ప్ లైన్ టీం సాయి కిరణ్, ప్రియాంక, షీ టీమ్ సభ్యురాలు స్వప్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రహీం ఖాన్ పేట ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ గూడెల్లి అంజయ్య సన్మానం

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలములోని రహీం ఖాన్ పేట ఆదర్శ పాఠశాలలో ఇదివరకు ప్రిన్సిపాల్ గా అదనపు బాధ్యత నిర్వర్తిస్తున్న గంగాధర్ గారు నేడు పాఠశాలకు నూతన ప్రిన్సిపాల్ గా పూర్తి బాధ్యతలు సేకరించిన గుడిల్లి అంజయ్య గారికి వారు మరియు ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు స్వాగతం పలకడం జరిగింది...మరియు...ఇల్లంతకుంట మండలములోని రహీం ఖాన్ పేట ఆదర్శ గ్రామంలో గల తెలంగాణ ఆదర్శ పాఠశాలలో గంటల ప్రతిపాదికన ఫిజిక్స్..భౌతిక శాస్త్రం.. సబ్జెక్టు బోధించుటకు అర్హత గల ఉపాధ్యాయులు కావాలని ప్రిన్సిపాల్ డాక్టర్ గూడెల్లి అంజయ్య గారు మాట్లాడుతూ ఒక ప్రకటనలో తెలిపారు.. అర్హత గల ఉపాధ్యాయులు పాఠశాలలో ఈ నెల జూన్ 30వ తేదీలో గా దరఖాస్తు చేసుకోవాలని తెలియజేసారు . జులై 1వ తేదీన ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థుల ఎంపిక జరుగుతుంది అని తెలియజేశారు...దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టు నందు పీజీ... బీఈడీ... పూర్తి చేసి ఉండాలని కోరారు. ఎంపిక అయిన అభ్యర్థులు 9.10.11.12..తరగతి లలో బోధించాలని కోరారు..

**జనసైన్యం సిటి**



# విద్యకు మాటలు చాలవు - ఆచరణ కావాలి



డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సమయంలో ప్రజలు కలగన్న ప్రధాన ఆశయాలలో ఒకటి నాణ్యమైన, అందరికీ అందుబాటులో ఉండే విద్యా వ్యవస్థ. దశాబ్దానికి పైగా గడిచినా విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలు మాత్రం పూర్తిగా తొలగిపోలేదు. పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయాల వరకు ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతుల లోపం, ప్రభుత్వ విద్యపై తగ్గుతున్న నమ్మకం, ప్రైవేటీకరణ ప్రభావం, నాణ్యత సమస్యలు, పరిశోధనలో వెనుకబాటు వంటి అంశాలు తరచూ వార్తల్లో నిలుస్తున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ విద్యారంగంపై సమగ్ర అధ్యయనం చేసి వందలాది సిఫార్సులతో నివేదిక సమర్పించడం ఒక ముఖ్యమైన పరిణామం. మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి నేతృత్వంలో ఏర్పాటైన ఈ కమిషన్ ప్రాథమిక విద్య నుంచి విశ్వవిద్యాలయ విద్య వరకు అనేక నిర్మాణాత్మక మార్పులను సూచించింది. కమిషన్ 305 పాఠశాలలను సందర్శించి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, నిపుణులతో చర్చించి 434 సిఫార్సులు సమర్పించినట్లు వెల్లడించింది.



అయితే ప్రశ్న ఏమిటంటే, ఆ సిఫార్సులు ఎంతవరకు అమలులోకి వచ్చాయి? ప్రభుత్వ చర్యలు వాటి దిశగా సాగుతున్నాయా? అనే అంశం. కమిషన్ నివేదికలో ప్రభుత్వ పాఠశాలల సంఖ్య పెంచడం, ప్రతి మండలంలో సరిపడా పాఠశాలలు ఏర్పాటు చేయడం, ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయడం, ప్రైవేటు పాఠశాలల ఫీజులను నియంత్రించడం, జూనియర్ కళాశాలలు, విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయడం వంటి కీలక సూచనలు ఉన్నాయి. కానీ విద్యావేత్తలు, ప్రతిపక్షాలు, పౌరసంఘాలు చెబుతున్నదేమిటంటే నివేదిక శాసనసభలో సమగ్ర చర్చకు రావడం, దాని అమలుకు స్పష్టమైన కార్యాచరణ రూపొందించడం ఇప్పటివరకు జరగలేదని.

ఆకునూరి మురళి తన పదవీకాలం ముగియకముందే రాజీనామా చేయడం కూడా అనేక ప్రశ్నలకు దారితీసింది. అధికారికంగా ఆయన నివేదిక సమర్పణతో తన బాధ్యత పూర్తయిందని పేర్కొన్నప్పటికీ, ప్రభుత్వం ముఖ్యంగా ఫీజుల నియంత్రణ వంటి సిఫార్సులను అమలు చేయడంలో ఆలస్యం చేస్తోందన్న అభిప్రాయాలు మీడియాలో వ్యక్తమయ్యాయి. ఇది ఒక పెద్ద సమస్యను సూచిస్తుంది. మన దేశంలో, ముఖ్యంగా రాష్ట్రాల్లో, కమిటీలు ఏర్పాటు చేయడం సులభం. కానీ వాటి నివేదికలను అమలు చేయడం మాత్రం అరుదు. విద్యా సంస్కరణలు రాజకీయ ప్రసంగాలకే పరిమితం కాకుండా కార్యరూపం దాల్చాలి.

తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరంగానే ఉంది. కొన్ని ప్రాంతాల్లో విద్యార్థుల సంఖ్య తగ్గడం వల్ల పాఠశాలల విలీనాలు, మూసివేతలు జరిగాయి. మరోవైపు ప్రైవేటు విద్యాసంస్థలపై ఆధారపడే కుటుంబాల సంఖ్య పెరిగింది. ఫీజుల భారం మధ్యతరగతి, పేద కుటుంబాలను తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. కమిషన్ కూడా విద్యా వాణిజ్యీకరణపై ఆందోళన వ్యక్తం చేస్తూ కఠిన నియంత్రణ వ్యవస్థను సిఫార్సు చేసింది. అయినప్పటికీ ప్రతి ఏడాది ప్రైవేటు పాఠశాలలు భారీగా ఫీజులు పెంచుతున్నాయన్న విమర్శలు కొనసాగుతున్నాయి.

విద్యావేత్తలు ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ శాంతా సిన్హా తదితరులు చాలా కాలంగా ఒకే అంశాన్ని ప్రస్తావిస్తున్నారు. కొత్త భవనాలు కట్టడం మాత్రమే విద్యా సంస్కరణ కాదు; ఇప్పటికే ఉన్న వేలాది ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయడమే నిజమైన సంస్కరణ అని వారు వాదిస్తున్నారు. ప్రభుత్వ విద్యపై ప్రజల విశ్వాసం పెరగాలంటే నాణ్యమైన బోధన, సరిపడా ఉపాధ్యాయులు, గ్రంథాలయాలు, ప్రయోగశాలలు, డిజిటల్ వసతులు అందుబాటులో ఉండాలని సూచించారు. రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 20 జావతీఎవత్ విద్యకు కేటాయించాలని కూడా కొందరు నిపుణులు డిమాండ్ చేశారు.

విశ్వవిద్యాలయాల పరిస్థితి మరింత క్లిష్టంగా ఉంది. అనేక విశ్వవిద్యాలయాల్లో రెగ్యులర్ అధ్యాపకుల కొరత తీవ్రమైంది. పదవీ విరమణల తర్వాత కొత్త నియామకాలు జరగకపోవడం వల్ల కాంట్రాక్ట్ అధ్యాపకులపై ఆధారపడాల్సి వస్తోందని అధ్యాపక సంఘాలు చాలా కాలంగా చెబుతున్నాయి. పరిశోధన, అకాడమిక్ నాణ్యత, జాతీయ ర్యాంకింగ్స్‌పై దీని ప్రభావం పడుతోంది. ఉన్నత విద్యలో మౌలిక సదుపాయాలు, పరిశోధన నిధులు, అధ్యాపక నియామకాలు లేకుండా ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయాల కలలు సాకారం కావు.

ఇదే సమయంలో ప్రభుత్వం కూడా కొన్ని చర్యలు తీసుకున్నదనే వాస్తవాన్ని విస్మరించలేం. వేలాది ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, బదిలీలు, పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధి, డిజిటల్ పరికరాల పంపిణీ, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల విస్తరణ వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు అధికారిక నివేదికలు చెబుతున్నాయి. అయితే సమస్యల పరిమాణంతో పోల్చితే ఇవి ప్రారంభ దశ చర్యలుగానే కనిపిస్తున్నాయి. విద్యా వ్యవస్థలో దశాబ్దాలుగా పేరుకుపోయిన లోపాలను సరిచేయడానికి మరింత పెద్ద స్థాయి పెట్టుబడులు అవసరం.

అసలు తెలంగాణ విద్యారంగం ఎదుర్కొంటున్న మూల సమస్య నిధుల కొరత మాత్రమే కాదు; ప్రాధాన్యతల కొరత కూడా. రోడ్లు, భవనాలు, భారీ ప్రాజెక్టులు కనిపిస్తాయి. కానీ ఒక మంచి ఉపాధ్యాయుడి ప్రభావం, ఒక బలమైన ప్రభుత్వ పాఠశాల విలువ వెంటనే కనిపించవు. అందుకే విద్య తరచూ రాజకీయ అజెండాలో వెనుకబడిపోతుంది. కానీ రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించేది మౌలిక సదుపాయాల కంటే మానవ వనరులే. నేడు విద్యలో పెట్టిన ప్రతి రూపాయి రేపటి ఆర్థికాభివృద్ధి, సామాజిక సమానత్వం, ఉపాధి అవకాశాలకు పునాది అవుతుంది.

తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ నివేదిక ఇప్పుడు ప్రభుత్వ ఫైళ్లలోనే పరిమితమైపోతే అది మరో కోల్పోయిన అవకాశంగా మిగిలిపోతుంది. ఆ నివేదికపై శాసనసభలో సమగ్ర చర్చ జరగాలి. అమలు చేయదగిన సిఫార్సులకు కాలపరిమితి నిర్ణయించాలి. ప్రాథమిక విద్య నుంచి విశ్వవిద్యాలయాల వరకు ఖాళీల భర్తీ, బడ్జెట్ పెంపు, పాఠశాలల విస్తరణ, ఫీజుల నియంత్రణ, నాణ్యమైన బోధనకు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలి. తెలంగాణ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మితమవుతుంది. ఆ వాస్తవాన్ని ప్రభుత్వం, ప్రతిపక్షాలు, సమాజం అందరూ గుర్తించినప్పుడే విద్య నిజంగా రాష్ట్ర అభివృద్ధి కేంద్రబిందువుగా మారుతుంది.

## స్పైడర్ 'భైరవుడు'.. చంపేసి శవయాత్రలకు వెళ్లిన సైకో



**జనసైన్యం సిటి**

మహేశ్ బాబు 'స్పైడర్' సినిమా విలన్ను తలపించే ఘోరం ఛత్తీస్గఢ్లో వెలుగుచూసింది. ఖర్వే గ్రామానికి చెందిన రామ్ సహాయ్ జైస్వాల్ పాత కక్షలతో 4 నెలల్లో 8మంది గ్రామస్థులకు మద్యంలో విషం కలిపిచ్చి చంపాడు. అంతటితో ఆగకుండా వారి అంత్య క్రియల్లో పాల్గొని కుటుంబీకుల ఆర్తనాదాలు వింటూ అమాయకుడిలా నటించాడు. తొమ్మిదో వ్యక్తి ప్రాణాలతో బయటపడటంతో ఈ నరరూప రాక్షసుడి విషయం వెలుగు చూసింది. పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు.

## రాష్ట్రంలో ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల్లో ఫీజుల దోపిడీ అరికట్టాలి

### ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్



**జనసైన్యం సిటి**

రాష్ట్రంలో ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు అధిక ఫీజుల దోపిడి చేస్తున్నాయని , ఇంజనీరింగ్ విద్యను పూర్తిగా వ్యాపారమయంగా మార్చారని యాజమాన్యకోట సీట్లను లక్షలాది రూపాయలకు అమ్ముకుంటూ విద్యా వ్యాపారం చేస్తున్నాయని, డిమాండ్ ఉన్న కోర్సు సీట్లకు ఇష్టానుసారంగా భారిగా ఫీజులు పెంచుతున్నారని, సీట్లను బ్లాక్ లో పెడుతూ మెరిట్ విద్యార్థులకు ఇవ్వకుండా లక్షల రూపాయల ఫీజులు కట్టేవారికి సీట్లు ఇస్తున్నారని కొన్ని కోర్సులకు విఫరీతమైన డిమాండ్ పెరిగిన నేపథ్యంలో ఆ సీట్లకు అడ్మీషన్ల కొరత సృష్టించి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షల రూపాయల ఫీజులు రాబడుతున్నారు. రాష్ట్రంలో ఇంజనీరింగ్ విద్య పేదవారికి అందే అవకాశం లేకుండా పోతుందని ఇంజనీరింగ్ కళాశాలలు యాజమాన్య సీట్ల భర్తీలో భారీగా అక్రమాలు చేస్తున్నాయని అనేక ఇంజనీరింగ్ కళాశాలలు నిబంధనలు పాటించడం లేదని అధికారులు తనిఖీలకు వెళ్ళే సమయంలోనే విద్యార్హత కలిగిన టీచింగ్ సిబ్బందిని తాత్కాలికంగా నియమించుకుంటూ, లేని సౌకర్యాలను ఉన్నట్టుగా చూపిస్తూన్నారని,తనిఖీల అనంతరం విద్యార్హత లేనివారితో కళాశాలలు నిర్వాహణ చేస్తూ, పలు ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని, సీఎం రేవంత్ రెడ్డి వద్ద విద్యాశాఖ ఉన్న సందర్భంగా ఇంజనీరింగ్ కళాశాలల ఫీజుల దోపిడీనీ నియంత్రించాలని, కొన్ని కళాశాలలు టిఏఎఫ్ఆర్సి నిర్ణయించిన ఫీజుల కంటే అదనంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని, అనేక కళాశాలలు విద్యార్థులను వారి తల్లితండ్రులను భయబ్రాంతులకు గురి చేసే విధంగా బౌన్సర్లను పెట్టుకొని ఫీజులపై ప్రశ్నిస్తే దాడులు చేయిస్తున్నారని, సీఎం రేవంత్ రెడ్డి ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల ఫీజుల దోపిడీ పై ఉక్కుపాదం మోపాలని , యాజమాన్య సీట్లను లక్షల రూపాయలకు అమ్ముకుంటున్న కళాశాలలపై ఏసిబి,ఐటి దాడులు నిర్వహించాలని మణికంఠ రెడ్డి,పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

## భూ పోరాటానికి సన్నద్ధం.. ఉప్పల్‌కు ఉద్యమకారులు తరలిరండి



**జనసైన్యం సిటి**

తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో జులై 2న హైదరాబాద్‌లోని ఉప్పల్ భగాయత్‌లో నిర్వహించనున్న భూ పోరాట కార్యక్రమానికి సంబంధించి కరీంనగర్, మానకొండూరు నియోజకవర్గాల్లో పోస్టర్ విడుదల కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న తెలంగాణ ఉద్యమకారులు భారీ సంఖ్యలో ఉప్పల్‌కు చేరుకుని భూ పోరాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ కరీంనగర్ జిల్లా బాధ్యులు గుంజపాడు హరి ప్రసాద్, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ భోగే పద్మ, కరీంనగర్, మానకొండూరు నియోజకవర్గాల టీఆర్ఎస్ ఇన్‌చార్జి బొడిగె పరశురాం గౌడ్ పాల్గొన్నారు. అలాగే భోగే రాజేశ్వరి, దేవా అనసరి, దుస్స రవీందర్, పోతు కనకయ్య, అవదుర్తి కళావతి, నాగవల్లి నిర్మల, చామనపల్లి చంద్రశేఖర్, అవదుర్తి శ్రవణ్, ప్రేమ్ సాగర్, అంతగిరి సంపత్, అంతగిరి పద్మతో పాటు పలువురు తెలంగాణ ఉద్యమకారులు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మానకొండూర్ ను 'మాదకద్రవ్య రహిత మండలం'గా మారుద్దాం




యువతను, విద్యార్థులను మాదకద్రవ్యాల మహమ్మారి నుండి రక్షించి, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించే లక్ష్యంతో మానకొండూరు మండలంలోని ఊటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం ఘనంగా జరిగింది. భారత ప్రభుత్వం చేపట్టిన "నషా ముక్త్ భారత్ అభియాన్" (వ్యసన రహిత భారత్) వారోత్సవాలలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుత కాలంలో సామాజిక మాధ్యమాల ప్రభావం వల్ల మాదకద్రవ్యాల వినియోగం పట్ల ఆకర్షితులయ్యే ప్రమాదం పెరిగిందని వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ఆధునిక సాంకేతికతను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలే తప్ప, వ్యసనాలకు బానిస కావద్దని సూచించారు. మాదకద్రవ్యాల వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, విద్యార్థుల బంగారు భవిష్యత్తుఅంధకారమవుతుందని హెచ్చరించారు. జూన్ 17 నుండి 26 వరకు జరుగుతున్న ఈ అవగాహన వారోత్సవాల్లో భాగంగా, విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై పూర్తిస్థాయి వివరణ ఇచ్చారు. మాదకద్రవ్య రహిత మానకొండూర్" లక్ష్యంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రతిజ్ఞ చేశారు. వ్యసనాలకు దూరంగా ఉంటూ, క్రీడలు, చదువుపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రమాదేవి, మిషన్ వాత్సల్య ప్రతినిధి సాదినేని రమేష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులందరూ వ్యసనాలకు వ్యతిరేకంగా పోరాడతామని, సమాజంలో చైతన్యం తీసుకువస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు బారీ బీమా పథకం వర్తింపజేయడం హర్షణీయం



**జనసైన్యం సిటి**

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బారీ బీమా పథకాన్ని రాష్ట్రంలోని ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా వర్తింపజేయడం పట్ల తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ కమిటీ హర్షం వ్యక్తం చేస్తున్నది.రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లు, సొసైటీలు, స్థానిక సంస్థల్లో వేలాది మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని, వీరికి కూడా రూ.60 లక్షల వరకు బీమా రక్షణ కల్పించడం ఉద్యోగుల కుటుంబాలకు గొప్ప భరోసానిస్తుందని జేఏసీ కమిటీ పేర్కొంది.

ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వ పాలనలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ అనేక సంక్షేమ పథకాలకు దూరంగా ఉండే పరిస్థితి గతంలో ఉండేదని, ప్రస్తుతం ప్రభుత్వం వారిని కూడా ఈ బీమా పథకం పరిధిలోకి తీసుకురావడం అభినందనీయమని తెలిపింది. ఉద్యోగి అనుకోని ప్రమాదానికి గురైన సందర్భంలో కుటుంబ సభ్యులకు ఆర్థిక భద్రత కల్పించే ఈ పథకం సామాజిక భద్రతకు నిదర్శనంగా నిలుస్తుందని పేర్కొంది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ కమిటీ రాష్ట్ర చైర్మన్ మరియు అధ్యక్షుడు పులి లక్ష్మయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు దోయిపడి శ్రీధర్ మరియు దుర్గం శ్రీను సంయుక్త ప్రకటనలో మాట్లాడుతూ, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంక్షేమం కోసం తీసుకున్న ఈ నిర్ణయానికి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, డిప్యూటీ సి యం బట్టి విక్రమార్క గారు సంబంధిత శాఖ మంత్రులకు మరియు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే రాష్ట్రంలోని ప్రతి ఔట్సోర్సింగ్ ఉద్యోగికి ఈ పథకం ప్రయోజనాలు అందేలా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసి, నమోదు ప్రక్రియను సులభతరం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.పులి లక్ష్మయ్య రాష్ట్ర చైర్మన్ మరియు అధ్యక్షుడు, దోయిపడి శ్రీధర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, దుర్గం శ్రీను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ కమిటీ.

## జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య ఇవ్వాలని కలెక్టర్ కు వినతి




జర్నలిస్టు పిల్లలకు ఫీజు రాయితీని ప్రైవేట్ పాఠశాలలు ఇవ్వడం లేదు వెంటనే 100% రాయితీలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఈరోజు బీసీ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారిని కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు దొగ్గలి శ్రీధర్ , బీసీ యువజన సంఘం నాయకులు మాదాసు , సంజీవ్ , బీసీ విద్యార్థి సంఘం నాయకులు కుటుంబ ఆదర్శ్ కలిశారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రభుత్వం జర్నలిస్టుల పిల్లలకు పూర్తి ఉచిత విద్యను అందించాలని ఆదేశాలు జారీ చేయగా దానికి అనుగుణంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు ఇయ్యగా ప్రైవేట్ పాఠశాలలు పూర్తిస్థాయిలో ఫీజు మాఫీ చేయడం సాధ్యం కాదని 10 నుండి 20% మాత్రమే మాఫీ చేస్తామని చెప్పడం జరిగింది సమాజానికి ఉపయోగపడే జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య ఎంతైనా అవసరం ఉంది కావున పూర్తిస్థాయి ఫీజులు మాఫీ చేసే విధంగా తమరు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గారిని కోరడం జరిగింది.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన సర్పంచ్ మేకల మహేశ్వరి ప్రభాకర్ యాదవ్



కొడిమ్యాల జన సైన్యం న్యూస్.
రామడుగు మండలంలోని కొరటపెల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులను గ్రామ సర్పంచ్ మేకల మహేశ్వరి ప్రభాకర్ యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ ఎన్.జి.ఆర్.ఎస్.నిధుల ద్వారా గ్రామ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయడం పట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు గ్రామ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ అభివృద్ధి కోసం 10 లక్షల రూపాయల నిధులు తెచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేయడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామము అభివృద్ధి కోసం అనేక నిధులు తెచ్చి గ్రామంన్నీ అభివృద్ధి చేస్తామని,గ్రామ అభివృద్ధి కోసమే మేము కష్టపడుతామని గ్రామాన్ని జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయితీ గా పేరు తీసుకరావడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు.గ్రామంలో ఏ సమస్య ఉన్న మా దృష్టికి తీసుకరావలని,వాటిని పరిష్కరించే విధంగా పనులు చేపడుతామని హామీ ఇచ్చారు.ఎన్.జి.ఆర్.ఎస్.నిధుల కేటాయింపు పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం, గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



జనసైన్యం సిటి

అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం (జూన్ 26) సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో (టీజీఏన్బీ) ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా 'యాంటీ డ్రగ్ అవేర్నెస్ వీక్' కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మూడవ రోజు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రూరల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో దుర్శెడ్ జిల్లా పరిషద్ పాఠశాల విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులతో మాదక ద్రవ్యాల దుర్వినియోగంకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేసారు.
ముఖ్యమైన అంశాలు:
అన్ని ప్రాంతాల్లో అవగాహన: కరీంనగర్ లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోనూ ఈ అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు సీపీ (కమిషనర్ ఆఫ్ పోలీస్) తెలిపారు.యువతపై ప్రత్యేక దృష్టి: భవిష్యత్తు తరాలైన యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా రక్షించేందుకు పోలీసు శాఖ నిరంతరం అవసరమైన చర్యలు చేపడుతుందని సీపీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయకుమార్, ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి, యాంటీ నార్కోటిక్ యూనిట్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ స్థానిక కార్పొరేటర్ రవీందర్, ఎస్సై లక్ష్మారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు (హెడ్ మాస్టర్) మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# యువతకు డ్రక్స్ కు బానిస కావద్దు



**జనసైన్యం సిటి**
జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మౌడల్ స్కూల్ లో వి ద్యార్థులకు ఇబ్రహింపట్నం ఎస్ ఐ నవిన్ కుమార్ సుచన మేరకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డ్రక్స్, చెడువ.యసానాలు,చెడ్డువ్యక్తులతో స్నేహం ,సైబర్ నేరాల పట్ల అవ గాహన కల్పించారు.గంజాయి విక్రయం చెస్తె 1908,సెబర్ నెరల బాధితులు 1930 టోల్ ఫ్రికి కాల్ చెయసయలని విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలని సూచించారు. డయల్ 100 తదితర అంశల పట్ల అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మౌడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ స్వర్ణలత,హెడ్ కానిస్టేబుల్ హడెల్లు,కానిస్టేబుల్ లు మహేంధర్, చైతన్య , ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లీడ్ సేఫ్' ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు సీసం (లెడ్) ప్రభావంపై అవగాహన



జనసైన్యం సిటి
పిల్లల ఆరోగ్యం, వారి మేధోవికాసంపై సీసం (లెడ్) చూపే దుష్ప్రభావాల పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యంగా 'లీడ్ సేఫ్' స్వచ్ఛంద సంస్థ కొత్తపల్లి మండలం మల్కాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసింది."ప్రొటెక్టింగ్ చిల్డ్రన్ త్రూ లీడ్ స్క్రీనింగ్, న్యూరోకాగ్నిటివ్ అసెస్మెంట్ అండ్ కమ్యూనిటీ" పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులలో సీసం శాతాన్ని గుర్తించడానికి లీడ్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సీసం ప్రభావం వల్ల పిల్లల మెదడు ఎదుగుదల, ఆలోచనా శక్తి ఏ విధంగా దెబ్బతింటుందో న్యూరోకాగ్నిటివ్ అసెస్మెంట్ ద్వారా వివరించారు. విషపూరిత సీసపు ప్రభావం లేని సమాజాన్ని నిర్మించడంలో సమాజం, తల్లిదండ్రుల పాత్ర ఎంతగానో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ట్రైన్ కలెక్టర్ వరప్రసాద్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు వెంకటేష్ , సౌమ్య మహేష్, జిల్లా విద్యాధికారి కే ప్రశాంత్ రెడ్డి, ఏపిసి చైర్ పర్సన్ కవిత, కార్పొరేటర్ జగన్ రెడ్డి, కోఆర్డినేటర్ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నషా ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమం



జనసైన్యం సిటి
నషా ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమం లో బాగంగా గంజ్ ప్రభుత్వ పాఠశాల లో డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ సిబ్బంది తిరుపతి పిల్లల కి అవగాహన కల్పించడం జరిగింది.ఇందులో భాగంగా పిల్లలు ఈ వయసులో చక్కగా చదువుకోవాలని, ఎలాంటి చెడు అలవాటు లకి దూరంగా ఉండాలని డ్రగ్స్ సంబంచిన సమాచారం తెలిస్తే 1098 కి కానీ 100కి కాల్ చేయాలని, సమచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంటుంది అని తెలిపారు.ఇందులో భాగంగా పాఠశాల హెడ్ మాస్టర్ స్వరూప గారు,చైల్డ్ ప్రొటెక్షన్ సిబ్బంది స్వప్నపాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.





# నేటి కిలాడీలు

వీరో కీ"లాడిలు
నాటికి నేటికి
మనిషి తనం ఎప్పుడు
మహిషి"తనమే
వాడి మనస్సుకు
నగిషీ ఎప్పుడో..!??
తల్లిపాలు తాగి
రొమ్మును గుద్దే జాతుంటదని
ఊరికె రాలేదేమో!!
ఒకడు ఏడిస్తె
మరొకడు బాదపడితె
చూడాలని కలలుకంటరు
తుంటరితనమో కంటగింపునో
కసాయితనం కొరి తెచ్చుకుంటరు
సాదినవాడే సంపుతడన్నట్లు
తోడు వచ్చినోడే దొంగైతడంట ..
సాటివాని కంట్లో కారం చల్లి
ఇళ్ళు గుల్ల చేయాలనే
పన్నాగం పన్నుతడు
పిలిచి పిల్లనిత్తె
పట్టపగలే తల్లి
తాళినెత్తుకపోయిండంట
కూసోబెట్టి కడుపునిండ
తిండిపెడితె తిన్నతలెల్నే
ఏరిగి ఏడిచిండంట
అందుకే కన్నోల్లని బట్టి
తనయులెళ్ళు..తారట
అన్నా... అనుకుంటనే
ఆయాలుసాయాలు
కోసుకుపోతరంట
మనలోనే ఓ దొంగలుంటరు
వీళ్ళు పక్కాగా మనుషులే
వాళ్ళ అయ్యవ్వలెక్కనే
వాళ్ళు మారరు వాళ్ళకు
పుట్టినోళ్ళను మారనియ్యరు
దొంగలు ఎప్పుడు
దొంగలనే కంటరంట
మన గూటి చుట్టు తిరిగే
గుంటనక్కలు ఉండనే ఉంటయి
గుడ్డిగ నమ్మి ఉంటె
గద్దలెక్కన ఎత్తుకపోతయి
దగా చేసెటోడిని దగ్గరకు
రానియ్యకుండ్రి
దొంగగొడ్డులపై ఓ కన్నెయ్యండి
ఈ కొడుకులకన్న
కర్కషుకులే..కాస్త నయ్యం
కాస్తంత కరుణన్న ఉంటదేమో
వీళ్ళు ఎప్పుడు ఏది
ఎత్తుకపోతరో చూసి తిరుగుండ్రి
తోడుంటూనే తొంగొండి చూస్తయి
అదనుదొరికిందా
అమాంతం మింగచూస్తయి
చేయ్యిజారిందా
చేతివాటం చూపుతయి
పుట్టుకతో పుట్టిన బుద్ధికద!
పటుక్కుమనెదాక పోదు..!
మనకు జైయి కొడుతూనే
దోచుకెళ్ళే జగత్ జంత్రీలున్నరు
తస్మాత్ జగ్రత్త.. మిత్రులూ



యుగంధర్ జనగాని

## కరీంనగర్ జిల్లాను ప్రభుత్వ పథకాల అమలులో అగ్రభాగాన నిలపండి.




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలులో కరీంనగర్ జిల్లాను అగ్రభాగాన నిలపాలని రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి, జిల్లా స్పెషల్ ఆఫీసర్ సందీప్ కుమార్ సుల్తానియా అధికారులను ఆదేశించారు. బుధవారం నాడు రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి, జిల్లా స్పెషల్ ఆఫీసర్ సందీప్ కుమార్ సుల్తానియా హైదరాబాద్ నుండి నేరుగా కరీంనగర్ కలెక్టరేట్ కి చేరుకున్నారు . అనంతరం కలెక్టరేట్ లో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి, జిల్లా స్పెషల్ ఆఫీసర్ అధ్యక్షతన ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలతో మమేకమై వారి సమస్యలను గుర్తించి పరిష్కరించడమే అధికారుల ప్రధాన లక్ష్యంగా ఉండాలని అన్నారు. ప్రజలకు సేవలు అందించడం అధికారుల అదృష్టంగా బావించాలని అన్నారు. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా గుర్తించిన సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు . జిల్లా యంత్రాంగం సమన్వయంతొ పని చేయాలని సమస్యల పరిష్కారం ఒక నిరంతర ప్రక్రియగా కొనసాగాలని అని అన్నారు , రాష్ట్ర ప్రభుత్వం అనేక వినూత్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని, ప్రజలకు పాలనను చేరువ చేసేందుకే ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని తెలిపారు.ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు విజయవంతం చేయడమే కాకుండా , అధికారులు పథకాల సద్వినియోగం పై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రా స్థాయి లో ప్రభుత్వ పథకాల అమలు పై నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి కూడా ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికను కరీంనగర్ జిల్లాలో విజయవంతంగా నిర్వహించిన జిల్లా యంత్రాంగాన్ని ఆయన అభినందించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్, అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారని కొనియాడారు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేయాలని సూచించారు. మహిళల సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, అద్దె బస్సుల నిర్వహణ వంటి కార్యక్రమాల ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతోందని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, ఇతర మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగానిదేనని స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు నిధుల కొరత లేదని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు తదితర పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా 99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 10 ప్రధాన అంశాలపై జిల్లాలో కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. పరిశుభ్రత, ఫైళ్ల పరిష్కారంలో భాగంగా 4,290 ఫైళ్లు పరిష్కరించగా, 3,835 దరఖాస్తులు స్వీకరించామని, అరైవ్--అలైవ్ కార్యక్రమంలో 318 గ్రామపంచాయతీల్లో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు . వ్యవసాయ రంగంలో 1.93 లక్షల మంది రైతులకు రూ.143.35 కోట్లు రైతు భరోసా, 206 రైతు కుటుంబాలకు రూ.14 కోట్ల రైతు బీమా అందించగా, 319 కొనుగోలు కేంద్రాల ద్వారా మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ.554 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది అని అన్నారు . సంక్షేమ పథకాల కింద 45,920 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయగా, 96,775 కొత్త సభ్యుల పేర్లు చేయడం జరిగింది అని అన్నారు . మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.334 కోట్ల ప్రయోజనం, గృహజ్యోతి ద్వారా రూ.153.10 కోట్ల లబ్ధి కల్పించామని , ఇందిరమ్మ ఇండ్ల పథకంలో 10,209 మంది లబ్ధిదారులను ఎంపిక చేయగా, 7,220 ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయి అని అన్నారు. మెగా జాబ్ మేళాలో 292 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభించాయాని, ప్రజావాణి ద్వారా వచ్చిన 2,995 దరఖాస్తుల్లో 2,144 దరఖాస్తులు పరిష్కరించినట్లు కలెక్టర్ వివరించారు. బడిబాట కార్యక్రమం ద్వారా 9435 మంది ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను చేర్పించడం జరిగింది అని అన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో జిల్లాలో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక విజయవంతమైందని, కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ పవర్ ప్రజెంటేషన్ విశేషంగా ఆకట్టుకుంది. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం , నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో పాటు ఆయా శాఖల అధికారులు తమ తమ శాఖలకు సంబంధించి 99 రోజుల కార్యక్రమం పై ప్రజెంటేషన్ ఇచ్చారు.

## రన్నింగ్ కాలమ్

అయోధ్య మందిరంలో
కోట్లాదిసొమ్ము మాయం
దేవుడికే దిక్కులేకుంటే
ఎవరినడగాలి సాయం

మనుషుల్లో కనబడని
పాపకార్యాల భీతి
పేరుకు భక్తి మాటేగాని
సంపద పైనే ప్రీతి



-పెనుగొండ బసవేశ్వర్..

## నంది అవార్డు గ్రహీత డా. వేముల అశోక్‌కు ఘన సన్మానం



కొడిమ్యాల జన సైన్యం న్యూస్.

వీణవంక మండలం కనపర్తి గ్రామంలోని అభయాంజనేయ భజన మండలి ఆధ్వర్యంలో ప్రముఖ రంగస్థల కళాకారుడు, నంది అవార్డు గ్రహీత డా. వేముల అశోక్‌కు ఘన సన్మానం నిర్వహించారు. కళారంగ అభివృద్ధికి, నాటక రంగ సేవలకు ఆయన చేసిన విశిష్ట కృషిని గుర్తించిన తెలుగు వెలుగు సాహితి వేదిక స్వచ్ఛంద సంస్థ ఇటీవల నంది పురస్కారాన్ని ప్రదానం చేసింది. ఈ సందర్భంగా గ్రామంలోని కళాభిమానులు, భజన మండలి సభ్యులు కలిసి డా. అశోక్‌ను సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా భజన మండలి సభ్యులు మాట్లాడుతూ, రంగస్థల కళాకారుడిగా విశిష్ట సేవలు అందించిన డా. వేముల అశోక్‌కు నంది అవార్డు లభించడం తమ గ్రామానికి ఎంతో గర్వకారణమని అన్నారు. ఆయన సాధించిన ఈ ఘనత యువ కళాకారులకు స్ఫూర్తిదాయకమని, కళారంగంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కళాకారులు సమాజానికి సాంస్కృతిక విలువలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తారని, డా. వేముల అశోక్ వంటి కళాకారులు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కళలను ప్రోత్సహిస్తూ, రంగస్థల కళాకారులకు గుర్తింపు లభించడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో భజన మండలి అధ్యక్షుడు పార్లపల్లి భిక్షపతి, ఉపాధ్యక్షుడు చిలువేరు శ్రీనివాస్, ముంజ రవీందర్, బంగారి సారయ్య, చేతి యాదగిరి, ఆరెల్లి శ్రీనివాస్, పంజాల రాజు, పూర్ణచందర్, చిలువేరు సదయ్యతో పాటు మహిళా భజన భక్తులు పాల్గొన్నారు.

## జనగామ గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించిన సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎగ్గడి ఐలయ్య



**జనసైన్యం సిటి**


జనగామ గ్రామ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారి ఆదేశాల మేరకు గ్రామంలో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను హుస్నాబాద్ సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎగ్గడి ఐలయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఎస్సీ సప్లిమెంట్ నిధుల ద్వారా రూ.15 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడం అభినందనీయమన్నారు. అదేవిధంగా 2026 ఈజీఎస్ నిధుల ద్వారా బీసీ కాలనీలో రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం జరగడం గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను గ్రామానికి తీసుకురావడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామ శాఖ అధ్యక్షులు వల్లపు పరశురాములు, వార్డు సభ్యులు దేవరాజు, కోమల, శ్రీధర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు పోశయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రవీందర్, ఆదిరెడ్డి, పద్మ, సుజాత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎలాంటి హెచ్చరిక బోర్డులు లేకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం.




కరీంనగర్ నగరంలోని 40 వ డివిజన్ హనుమాన్ నగర్ లో డ్రైనేజీ నిర్మాణం కోసం బ్లూబెల్స్ స్కూల్ పక్కన సంధి రహదారి వెంబడి డ్రైనేజీని తవ్వి ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం కాంట్రాక్టర్ నిర్లక్ష్య వైఖరి కి నిదర్శనం అని అన్నారు. స్కూల్ పక్కనే పిల్లలు వందలాది మంది రోజు వస్తు పోతుంటారని స్కూల్ పక్కన కనీస హెచ్చరికలు లేకుండా పనులు చేయడం పూర్తిగా బాధ్యత రాహిత్యంగా ఉందని దీనిపై మున్సిపల్ అధికారులు వెంటనే సమాధానం చెప్పాలన్నారు. నిత్యం వందలాది మంది రోడ్డు వెంబడి వెళ్తుంటారని షైనింగ్ బోర్డులు ఎలాంటివి ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం దానికి మున్సిపల్ అధికారులు వత్తాసు పలకడం చూస్తుంటే విచిత్రంగా ఉందన్నారు. ఒక రోడ్డును తవ్వినప్పుడు ఎలాంటి బోర్డు లేకుంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలకు ఏమైనా జరుగుతే పూర్తి బాధ్యత కాంట్రాక్టర్ భరించాల్సి వస్తుందని వెంటనే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని లేని పక్షంలో కాంట్రాక్టర్ పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని పైడిపల్లి రాజ ఒక ప్రకటనలో హెచ్చరించారు.

## క్రమశిక్షణ నాణ్యమైన విద్య ద్వారానే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయవచ్చు



**జనసైన్యం సిటి**

ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేసే విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్య అందించడం ద్వారానే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయవచ్చని ఎండపల్లి మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ అన్నారు.

ప్రాథమిక పాఠశాల గుల్లకోట ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన పాఠశాల కరపత్ర ఆవిష్కరణ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడుతూ గుల్లకోట ప్రాథమిక పాఠశాలలో క్రమశిక్షణ ఉత్తమమైన బోధన రంగురంగుల టీషర్టు ఆకట్టుకునే ఆహ్లాదకరమైన పాఠశాల వాతావరణం బోధన మరియు బోధనేతర కార్యక్రమాల నిర్వహణ ద్వారా తల్లిదండ్రుల గ్రామస్తుల విశ్వాసాన్ని చూరగొన్న ఫలితంగానే జిల్లాలో రాష్ట్రంలో ఉత్తమ ప్రాథమిక పాఠశాలగా ఖ్యాతిని గడించిందని తెలిపారు .రాష్ట్రంలోనే ఉన్నతమైన స్థానాన్ని సాధించడం అభినందనీయమని ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం వలన పాఠశాలలో 190 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారని జిల్లాలోనే అత్యధిక ప్రాథమిక విద్యార్థులు కలిగిన పాఠశాలగా తీర్చిదిద్దిన ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి ని ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు .
గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ చందూరి రాజిరెడ్డి లాంటి ప్రధానోపాధ్యాయులు ఈ పాఠశాలకు రావడం మా గ్రామ అదృష్టమని రాజిరెడ్డి వచ్చినప్పటినుండి పాఠశాల అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని అంకిత భావంతో పనిచేసే ఉపాధ్యాయ బృందాన్ని ఏకతాటిపై నడిపిస్తూ తల్లిదండ్రులకు గ్రామస్తులకు ప్రభుత్వ పాఠశాల పై విశ్వాసం కల్పించారని అన్నారు ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రధానోపాధ్యాయులు తన చొరవతో లక్షలాది రూపాయల విరాళాలు దాతల ద్వారా సేకరించి అనేక సౌకర్యాలు కల్పిస్తున్నారని అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎస్ రమాదేవి ఆర్ మాలతి వి ప్రశాంత్ ఎన్ నరేష్ కుమార్ తో పాటు ఉప సర్పంచ్ జయమ్మ వార్డు సభ్యులు తిరుపతి భూసారపు భూమయ్య ప్రీ ప్రైమరీ శిక్షకురాలు శిరీష తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**జనసైన్యం సిటి**

అనేక సంవత్సరాలుగా వెట్టిచాకిరి చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని సిఐటియు జిల్లా అధ్యక్షుడు యు శ్రీనివాస్ అన్నారు ఈరోజు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కార్యదర్శి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వచ్చేముందు గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతినెలా ఒకటో తారీఖు నాడు వేతనాలు ఇస్తామని చెప్పి హామీ ఇచ్చిందని ఇచ్చిన హామీ అమలు చేయడం లేదని అదే విధంగా పర్మినెంట్ చేస్తామని గత సమ్మె సందర్భంగా కాంగ్రెస్ నాయకులు హామీలు కురిపించి అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచిన ఇంతవరకు కార్మికుల సమస్యలు పరిష్కరించడం లేదన్నారు రాష్ట్ర ప్రభుత్వం నేరుగా ట్రెజరీల ద్వారా ఇతర డిపార్ట్మెంట్లో ఇస్తున్నట్టుగా గ్రామపంచాయతీ సిబ్బంది అందరికీ ఒకటో తారీకు నాడు వేతనం ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని చెప్పి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో వచ్చిన విధంగా గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని ,మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, మరణించిన కార్మికులకు అంత్యక్రియల నిమిత్తం 30 వేల రూపాయలు ఇవ్వాలని, గ్రామపంచాయతీ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని తదితర సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని లేనియెడల ఈ సమస్యల పరిష్కారం కోసం రానున్న వర్షాకాలంలో నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్ మండల నాయకులు బుడిగె అంజయ్య బరిగల మల్లయ్య ఎలుక పెల్లి సారయ్య బరిగల మల్లవ్వ మానకొండూరు మండల నాయకులు రాజు కే సంపత్ జి రంజిత్ ఎం సరూప ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.